పట్టుచీర

దీపావళి కథల పోటీలో
రు. 750 లు
బహుమతి పొందిన కథ

ఏడేళ్ల వయసప్పుడు దుర్గ అమ్మా, నాన్నలతో కలిసి సినీమా కెళ్లింది. అదొక పురాణ గాథ. పైగా రంగుల్లో తీసారేమో దుర్గకి ఆ సినీమా నచ్చింది. అంతకన్నా ఆ సినీమాలో సీత పాత్రధరించిన ఆవిడ కట్టుకున్న పట్టుచీర మరీ నచ్చింది అందమైన నీలం రంగు పట్టుచీర. చాలా చాలా నచ్చింది. అందుకే తల్లి నడిగింది :

"అమ్మా! నాకూ అటువంటి చీర కొనవే."

పక్కసీట్లో ఉన్నావిడ ఎవరో గట్టిగా నవ్వింది. "ఉష్. గట్టిగా అరవకు" తల్లి మందలింపు.

దుర్గ అప్పటికి ఊరుకుంది.

సినీమా అయిన్తర్వాత మళ్లీ అడిగింది రిక్షాలో :

"అమ్మా ! నాకూ కొనవే అలాటి చీరా?"

"ఏమిటే? చంపేస్తున్నావ్, జిడ్డుముండా. పిచ్చిగానీ ఎత్తిందేమిటి?" విసుక్కుంది తల్లి.

దుర్గ ముఖం చిన్నబోయింది.

"ఎందుకు పార్వతీ దాన్ని కసుర్తావ్? దానికేం తెలుస్తుంది?" అని ఆవిడని మందలించి, "చూడమ్మా దుర్గా! నువ్విప్పట్నుంచి చీర కట్టుకోకూడదు. ఆ చీరేమో చాలా పెద్దది. మరి నువ్వేమో యింకా చిన్నదానివి. నీ కెలా సరిపోతుంది చెప్పు ?" అన్నాడు దుర్గ తండ్రి లాలనగా.

దుర్గ కొంచెంసేపు ఆలోచించి —

"మరైతే నే నెప్పుడు కట్టుకుంటా న్నాన్నా ఆ చీరా" ఆతృతగా అడిగింది.

"యింకో పదేళ్లు పోవాలి. అప్పుడు నువ్వు పెద్దయిపోతావ్ కదా, అప్పుడు నీకూ పెళ్లవు

తుంది కదా? అప్పుడూ...''అని తండ్రి నవ్వేడు.

''పో నాన్నా!''అని సిగ్గుపడింది ఏడేళ్ల దుర్గ.

* * *

దుర్గతో బాటు కోరిక కూడా పెరిగింది. దుర్గ కోరికకి పదేళ్ల వయసొచ్చింది. దుర్గకి పట్టుచీర కట్టుకునే వయసొచ్చింది అందుకే...

అక్క పెళ్లిలో అడిగింది మళ్లీ:

''అమ్మా! నాకూ అటువంటి పట్టు చీర కొనవే?''

పిల్లలు ఎంత పెద్దవాళ్లయినా, తమ కన్న వారిదగ్గర పసిపిల్లలే! మారాంచేసి మరీ తమ కోరిక తీర్చుకుంటారు. అయితే ఆ కోరిక తీరడానికి పేదరికం అడ్డొస్తే?...

''ఆఁ. కొంటాం తల్లీ. ఈ మాత్రం తింటున్నందుకే సంతోషించాలి. అయినా నీ పెళ్లి కెలాగూ కొనాలిగా.''అంది తల్లి.

దుర్గకి మళ్లీ సిగ్గు వచ్చింది. అంతే కాకుండా కోపంకూడా వచ్చింది.

''ఏంటమ్మా! ఏదడిగినా పెళ్లికి కొంటానంటావ్?'' అంది.

''ఇప్పుడు అల్లరి పెట్టకు తల్లీ. బోల్డు పనులున్నాయి. చిన్నపిల్లవేం కాదు''అంది ఆవిడ వెళ్లిపోతూ

దుర్గ మనసులో యింకా ఆ పట్టుచీరే మెదులుతోంది.

''అక్కకి కొన్న పట్టుచీర యెంత బావుంది? నీలంరంగు మీద పెద్దపువ్వులు వెండిలా మెరుస్తున్నాయి. నిజంగా చాలా బాగుంది. నాకూ అలాటి చీర ఉంటే బాగుణ్ను. పోనీ ఒక్కసారి కట్టుకుని మళ్లీ అక్కకి యిచ్చేస్తానంటే? అమ్మో! యింకేమన్నా ఉందీ? అమ్మ చంపేయదూ? ... మరెలా నేనూ పట్టుచీర కట్టుకోవడం?... నాన్ననడిగితే?... అవును నాన్నయితే తప్పక కొంటారు. అమ్మయితే ''యిప్పుడెందుకు? డబ్బుల్లేవండగ. నీ పెళ్లి కెలాగూ కొనాలిగా'' అంటుంది. అమ్మకేం తెలీదు. నాన్ననే అడుగుతాను.''

తిన్నగా తండ్రి దగ్గరకు వెళ్లింది దుర్గ.

''ఏమ్మా! కొత్తచీర కట్టుకోలేదు యింకా యీ చీరతోనే ఉన్నావేం?'' అన్నాడాయన.

''నేనా చీర కట్టుకోను.'' తల దించుకుని జవాబు చెప్పింది, కళ్లలో కోపాన్ని చూపిస్తూ.

''ఏం?'' అన్నాడాయన, దుర్గ కళ్లలోకి పరీక్షగా చూసి.

''దానికాచీర అక్కర్లేదుట. పట్టుచీర కొంటేగాని కట్టదట మహారాణి.'' అంది దుర్గ తల్లి లోపలకు వస్తూనే, విసుగ్గా.

దుర్గకి కోపం వచ్చింది.

''ఏం? అక్కకి కొన్నారుగానీ, నాకు కొన్లేరేంటి? అన్నీ దానికే కొంటారు.'' అంది ఈర్ష్యగా.

దుర్గ తల్లి యేదో అనబోయింది. కానీ దుర్గ తండ్రి ఆమెను వారించాడు.

''చూడు దుర్గా! మీ అక్క మరో ఇంటి కెళ్తోంది. మరి దానికి కొత్త బట్టలు ఉండద్దా? నీకూ కొన్నాళ్లకి పెళ్లవుతుంది. అప్పుడు నీకూ కొంటాం. యేం?'' అన్నాడాయన.

''పో నాన్నా! నువ్వూ యిలాగే అంటావ్.'' దుర్గ విసుక్కుంది.

''అదికాదమ్మా! యిప్పుడు ఉన్నపళంగా పట్టుచీరకొని తెమ్మంటే ఎక్కడ నుండి కొని తేగలను చెప్పు? నా పరిస్థితి కూడా కొంచెం ఆలోచించు. నేను సంపాదించేదెంతో నీకు తెలుసు కదా? ...'' అని కూతురు ముఖంలోకి చూసేడు.

తండ్రి మనసు కష్టపెట్టినందుకు బాధపడి తల దించుకుంది దుర్గ. ఆయన కూడా అది గమనించి—

''సరేలే అవన్నీ యిప్పుడెందుకు? నీకూ తొందరలోనే ఓ పట్టుచీర కొంటాను. ఏమ్మా?''అన్నాడాయన.

''నీ యిష్టం నాన్నా!'' అంది దుర్గ మరేమనాలో తోచక.

అసలు అంతకంటే మరేం అంటుంది? ఆమె పెరిగిన వాతావరణమే అటువంటిది ఎప్పుడూ తండ్రి తెచ్చిన బట్టలు కట్టుకోవడమే తప్ప. నాకిది కావాలని ఆమె యేనాడూ కోరలేదు. కానీ యీసారి అలా అడిగి తండ్రి మనసుని బాధపెట్టినందుకు, ఆమె కూడా బాధపడింది. మరెప్పుడూ అడగకూడదనుకుంది ...

అయితే ఆరోజు తప్పకుండా వస్తుందని, తను తప్పకుండా పట్టుచీర కట్టుకుంటుందని దుర్గ యెన్నో ఆశలు పెంచుకుంది ...

అసలు ఒక విధంగా చెప్పాలంటే ఆమె కోరికేం గగనకుసుమం కాదేమో! ఆ కోరిక ఎలాగేనా తీరుతుందను కుందామె. కాని ఆమె విషయంలో ఆ కోరిక గగన కుసుమమే అయింది. అన్నీ మనం అనుకున్నట్టు జరగవు కాబట్టే యిది జీవితం. దుర్గ తండ్రి మరికొన్ని సంవత్సరాలు బతికిఉంటే ఆ కోరిక తీరేదేమో!... కానీ అలా జరగలేదు ఆయనకి ఓ రోజు హఠాత్తుగా గుండెల్లో నొప్పి వచ్చింది. విపరీతమైన నొప్పి. ఆ నొప్పి ఆయన భరించలేక పోయేరు. డాక్టర్ దగ్గరకు తీసుకువెళ్లేరు. అయితే ఆయనకి డాక్టర్ అవసరమే లేకపోయింది. రిక్షాలోనే ఆయన గుండె ఆగి చచ్చిపోయేడు.

అంతే! ఆ తర్వాత ఆయన భార్యా, పదిహేనేళ్ల కొడుకూ, దుర్గా ఒంటరి వాళ్లయిపోయేరు. దుర్గ తల్లికి హఠాత్తుగా ఎదురైన యీ పరిస్థితి తట్టుకోలేనట్టు చేసింది. ఫలితంగా ఆవిడ మంచం పట్టింది. యింక మిగిలిన ఒక్క కూతురికీ పెళ్లి చెయ్యలేదనే ఆవిడ బాధంతా. ఆవిడ పరిస్థితికి జాలిపడి, ఆవిడ అన్నయ్య తన కొడుకు విశ్వనాథంకి దుర్గను చేసుకుంటానన్నాడు. ఆవిడ ఆ మాటకి యెంతో సంతోషించింది. తనింక నిశ్చింతగా చచ్చిపోవచ్చుననుకుంది. కూతురు పెళ్లికూడా చూసి చచ్చిపోదామని ఆశపడింది. అయితే ఆ ఆశ తీరకుండానే ఆవిడ చచ్చిపోయింది.

దుర్గ మేనమామ కూడా ఏమంత డబ్బు కలవాడుకాడు. అతని సంసారం కూడా మధ్య తరగతికి చెందినదే! అయినా చెల్లెలికిచ్చిన మాటను నిలబెట్టుకోడానికి, మరునటి సంవత్సరమే విశ్వనాదంకి దుర్గనిచ్చి పెళ్లి చేసేడు. పెళ్లి ఏం అంత ఆడంబరంగా జరగలేదు. తల్లి చనిపోవడంతోనే తన కోరికలన్నీ చంపేసుకుంది దుర్గ. తన జీవితం యీ విధంగా ఒక వొడ్డుకు చేరినందుకు ఆమె సంతోషించింది. దుర్గ పెళ్లి, దుర్గ పట్టుచీర కట్టుకోకుండానే జరిగిపోయింది. భర్తకి వచ్చే కొద్దిపాటి జీతంతోనూ ఖర్చులు గడవడమే కష్టంగా ఉండేది ఆ పరిస్థితులలో. మిగిలిన కోరికలకి తావెక్కడుంది? అందుకే దుర్గ తన కోరికలన్నీ లోపలే దాచేసుకుని, సంసార సాగరంలో పడింది. కాలచక్రం పరుగులో యిరవైయేళ్లు వెనక్కి వెళ్లిపోయేయి. ఈ యిరవైయేళ్ల కాలంలోనూ దుర్గ అత్తమామలు చనిపోవడం, కొడుకు అనంత్ చదువు పూర్తిచేయడం, కూతురు పద్మ పెళ్లికెదిగి కూర్చోడం, జరిగింది

చదివారా ?
పిల్లల కథల పక్ష పత్రిక
పొదరిల్లు
వెల 70 పైసలు ఏజంట్లు లేనిచోట డిపాజిట్ కట్టగల ఏజంట్లు కావాలి.
వివరాలకు :
మేనేజరు పొదరిల్లు
నెం 3 బరాకా రోడ్డు, మద్రాసు—12

దీర్ఘరోగులకు ఉత్తమ సిద్ధ వైద్యం!

హస్తప్రయోగం, అంగంచిన్నదై అవసరకాలమందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు పోస్టు ద్వారా కూడా వైద్యం చేయ బడును. వరిబీజం (బుడ్డ), మూత్ర వ్యాధులు, ఆపరేషన్ లేక ఉడ. రండి
డా. దేవర, పోస్.551, మార్వాడి గుడివద్ద, తెనాలి, బ్రాంచి : 9-డి, శివాజీ స్ట్రీట్, మద్రాసు—17.

WHEN NATURE FAILS
New Super Height మరింతఎత్తు, పొడుగు కాగలరు (2నుండి 8అం. వరకు పూచీ)
For Super Heightness
మీరు పొడుగు పెరగ దలచుకుంటే ప్రపంచప్రఖ్యాతి పొందిన మా హైటెక్స్ HYTEX ఔషధాన్ని వాడండి. వయోపరిమితిలేదు స్త్రీలు, పురుషులు కూడా పుచ్చుకోవచ్చు. HYTEX is a great **name and meant for popular people.** వెల : బుడ్డి 1 కి (20 Tabs) Rs 3-75. పోస్టేజి అదనం. 3 Phails (60 Tabs) Rs. 11-25. Postage free.
SCIENCE HAS SOLVED THE PROBLEMS
STOP GREY HAIR పిన్నవారుగా అగుపించండి. మీరు పిన్న వార్లైనట్లేమీకుఅనిపిస్తుంది. (Feel) Unobtainable anywhere else in the world. సంవత్సరాలుగా జరిపిన పరిశోధన ఫలితమైన బాల్ కాలా తేల్ BAL KALA TEL Brilliantine Hair Colour అద్భుతముగ తెల్లజుట్టును శాశ్వతంగా వేళ్ల నుంచి నల్లబడేట్లు చేస్తుంది. వెల: బుడ్డి 1కి Rs. 3 only. పోస్టేజి అదనం. 3బుడ్లు Rs. 7-50 పోస్టేజి ఉచితం. తల తెల్లగాగాని, రంగువేసినట్లుగాని అగుపించదు. షరా: ఉత్తరాలుఇంగ్లీషులో వ్రాయండి.
M/S. VICTORIA COMMERCIAL COY, (A.M.W.11/74) Flat Door No. 3883X, Beat No. 1, Ambala Cantt-133001 (N.I.)

పట్టు చీర

అయినా ఆమె కోరిక మాత్రం తీరలేదు !

* * *

"అమ్మా! నాన్నా!" సంతోషంగా కేకలు వేస్తూ యింట్లోకి వచ్చేడు అనంత్.

వంటింట్లో ఉన్న దుర్గమ్మ కంగారుగా వచ్చి—

"ఏమిట్రా బాబూ! అలా కేక పెట్టావ్. ఏమైంది ?" అని ప్రశ్నించింది.

"నాకు యల్ ఐ సి. లో ఉద్యోగం వచ్చిందమ్మా! ఎల్లుండి పదిహేనో తారీఖున వచ్చి జాయినవమని ఆర్డర్సు వచ్చేయమ్మా." ఆనందంగా అన్నాడు అనంత్.

"ఎంత చల్లని వార్త వచ్చిందిరా! ఆ భగవంతుడిన్నాళ్లకి మనని దయ చూసేడండీ." అంది దుర్గమ్మ.

అవును. చదువు పూర్తిచేసిన రెండేళ్లకి గానీ ఉద్యోగం దొరక్కపోతే అలా అనిపించడం ఎవరికైనా సహజమే!

"నే చెప్పలేదు దుర్గా! ఆ ఉద్యోగం వీడికి తప్పకుండా వస్తుందని." అన్నాడు విశ్వనాథం.

"ఇదంతా మీ ఆశీర్వాదం నాన్నా" అని అనంత్ తల్లిదండ్రులకాళ్లకి నమస్కరించేడు.

"వెయ్యేళ్లు వర్థిల్లు బాబూ! త్వరలోనే ఓ యింటి వాడివై పిల్లా పాపలతో కలకాలం సుఖంగా వర్థిల్లు" అని ఆశీర్వదించింది దుర్గమ్మ.

విశ్వనాథం మనసులోనే అనంత్‌ను దీవించేడు.

"అన్నట్టు పదిహేనో తారీఖున కదూ వచ్చి చేరమన్నది?" విశ్వనాథం అడిగేడు.

"అవున్నాన్నా,"

"అంటే సోమవారం అన్నమాట. యింకా రెండు రోజులే ఉంది" దుర్గమ్మ బెంగగా అంది.

"ఇంతకీ ఏ ఊరో చెప్పావ్ కాదేం?" విశ్వనాథం అడిగేడు.

"రాజమండ్రి నాన్నా"

"పోనీలే. యీ నాటికైనా నీకు ఉద్యోగం వచ్చేసింది అంతే చాలు" అంది దుర్గమ్మ.

"దుర్గా! వడ్డించెయ్. ఆఫీసుకి టయిమవుతోంది" అన్నాడు విశ్వనాథం.

"రండి. మీదే ఆలస్యం. ఏరా! నువ్వు కూడా భోజనం చేస్తావా ?"

"యిప్పట్నుంచీ వద్దమ్మా! నా ఫ్రెండ్స్‌ని కలిసి వస్తాను. పద్మతో తింటాన్లే" అన్నాడు

"సరే. నీ యిష్టం. నువ్వెప్పుడు తింటానంటే అప్పుడే పెడతాను."

అనంత్ బయటకు వెళ్లిపోయాడు. అనంత్ వెళ్లినవేపుచూస్తూ దుర్గమ్మ అంది. "హమ్మయ్య! ఇన్నాళ్లకి హాయిగా ఉందండి. వాడికి ఉద్యోగం వచ్చింది. యిక మనం సుఖంగా ఉండొచ్చు"

"సంతోషానికేంగాని, వడ్డించు" అన్నాడు విశ్వనాథం నవ్వుతూ.

ఆ రోజు భోజనందగ్గర విశ్వనాథం ఎక్కువగా తినడంలేదు

"కూర కూడా కొంచమే తిన్నారు మజ్జిగలోకి అన్నం వేస్తాను" అంది దుర్గమ్మ

"వద్దు దుర్గా! కడుపు నిండిందిప్పటికే"

"ఏమండీ! కొడుక్కి ఉద్యోగం దొరికిందన్న ఆనందంతోటే కడుపు నిండి పోయిందేమిటి ?"

విశ్వనాథం భార్య ముఖంలోకి చూసేడు.

* * *

అనంత్ ఉద్యోగంలో చేరి నెల రోజులు గడిచిపోయేయి.

"పోస్ట్ !" అన్నకేక వినిపించింది.

భోజనానికి కూర్చోబోతున్నదల్లా ఆగి. వెళ్లి కవరుతీసుకుని పరిశీలనగా చూసింది. ఆ ఉత్తరం అనంత్ రాసిందేనని దస్తూరీ చూడగానే పోల్చుకుంది దుర్గమ్మ. ఆత్రుతగా ఉత్తరం చదివింది.

మ. రా. నాన్నగారికి,

నమస్కారములు. నేను క్షేమం. అక్కడ మీరూ, అమ్మా, పద్మా క్షేమమేననితలుస్తాను. నేను నిన్ననే నా మొదటి నెల జీతం అందుకున్నాను. ఆ డబ్బుతో మీకు ఓ పంచె, అమ్మకి ఓ పట్టు చీరా, పద్మకి ఓ చీరా తీసుకున్నాను. అమ్మకి కొన్న పట్టు చీరను యిన్‌స్టాల్‌మెంట్సు మీద తీసుకున్నాను. అంటే యీ నెల యాభై రూపాయలిస్తే, మిగతా డబ్బులో మరో యాభై రూపాయలువచ్చే నెల యివ్వాలి. అమ్మచీర రెండువందల తొంభై రూపాయలయింది. ఆ చీర చాలా బాగుంది.

నా ఉద్యోగం కూడా బాగానే ఉంది. ఎక్కువ కష్టపడనక్కర్లేదు. యిక్కడ నేనూ, మరో ఫ్రెండూ ఒకే రూమ్ తీసుకుని అందులోనే ఉంటున్నాము. రూమ్ బాగానేవుంది. యిక్కడ హోటల్ భోజనం

ఫర్వాలేదు. యింలే సంగతులు. యీ నెల పదిహేడవ తారీఖున మన ఊరు వస్తున్నాను. అమ్మకి నా నమస్కారములు. పద్మని అడిగేనని చెప్పండి. పరీక్షలకు బాగా చదువుతూందని తలుస్తాను. ఉంటాను. అనంత్."

ఉత్తరం రెండుసార్లు చదువుకుంది దుర్గమ్మ.

కొడుకు తనకు పట్టుచీర కొనినందుకు ఎంతో సంతోషం కలిగిందామెకు.

తనకి పట్టుచీర!

యిన్నాళ్లకి, యిన్నేళ్లకి పట్టుచీర! యిన్నాళ్లుగా తీరని తన కోరిక యిక ఫలించబోతోంది. యిన్నేళ్లూ 'గగనకుసుమం'గా ఉన్న కోరిక, యీ నాడు చేతికి అందబోతోంది.

తండ్రీ, భర్తా తీర్చలేని తన కోరిక కొడుకు తీరుస్తున్నాడు.

ఆమె మనసు ఆనందంతో పొంగిపోయింది.

"పిచ్చినాయనకి నేనంటే అభిమానం" అనుకుంది.

ఆమె మనసులో పట్టుచీర మెదిలింది. ఎలా వుంటుందా పట్టుచీర? నీలం రంగుమీద పెద్ద పెద్ద పువ్వులేనా?

అదైతేనే బాగుణ్ణు...

అది కాకపోతే?...

ఏదైతేనేం? పట్టుచీరకదా? అయినా తనకేరంగులిష్టమో అనంత్‌కి తెలీదూ?

హఠాత్తుగా ఆమెకి తన పదిహేడేళ్ల వయస్సులో, అక్క పెళ్లిలో జరిగిన సంఘటన జ్ఞాపకం వచ్చింది.

"అంటే ఆ కోరిక తీరడానికి యిరవయ్యేళ్లకు పైగా అయిందన్నమాట." అనుకుంది.

కానీ వెంటనే తనకోసమని అనంత్ ఏమీ కొనుక్కోనందుకు ఆమె మనసు కొంచెం బాధపడింది. ఉత్తరం మరోసారి చదువుకుంది. "ఇక్కడ భోజనం ఫర్వాలేదు"

"పాపం వెర్రితండ్రి. ఎలా అయిపోయేడో ఏంటో? అడిగినంత వడ్డిస్తాడో వడ్డించడో ఆ వెధవ?" అనవసరంగా హోటల్ వాడిని ఆడిపోసుకుందామె.

ఆ తర్వాత భోజనానికి తను కూర్చోబోతున్న సంగతి జ్ఞాపకం వచ్చింది. వీధి తలుపువేసి భోజనానికి కూర్చుంది.

ఆరోజు ఆమెకి అంత ఎక్కువగా భోజనం సయించలేదు.

కొడుకు తనకి పట్టుచీర కొన్నాడన్న ఆనందం ఒకపక్కా, కొడుక్కి హోటల్ భోజనం పడలేదన్న బాధ మరోపక్కా ఆమెని భోజనం చెయ్యనివ్వలేదు.

"తొందర్లో పెళ్లిచేసేస్తే, ఆ వచ్చేదే వాడికింత ఉడకేసి పెడుతుంది." అని అనుకుంది.

* * *

"అన్నయ్యుత్తరం రాసేడు నాన్నా!" అంది పద్మ. మధ్యాహ్నం కాఫీకి యింటికి వచ్చిన విశ్వనాథంతో

"ఏం రాసాడేమిటి?" సంతోషాన్నీ, ఆతృతనీ అణచిపెట్టుకుంటూ అడిగేడు విశ్వనాథం.

"ఉత్తరం యిదుగో. చదవండి" అని అందించింది దుర్గమ్మ.

విశ్వనాథం కళ్లజోడు పెట్టుకుని ఉత్తరం చదవసాగేడు తన్మయంగా.

"మీకో పంచా, నాకోపట్టుచీరా, పద్మకో చీరా కొన్నాడట." అంది దుర్గమ్మ, భర్త చదువుతున్నా.

లతను ఉత్తరం చదవడం పూర్తిచేసి—

"పాపం! వాడికోసమని యేంకొనుక్కోలేదు." అన్నాడు బాధగా.

పద్మకిదేం పెద్ద విషయమనిపించలేదు. "వాడికేం? యీ నెల కాకపోతే, వచ్చేనెల కొనుక్కుంటాడు" అనుకుంది.

దుర్గమ్మ కాఫీ యిచ్చింది. విశ్వనాథం కుర్చీలో కూర్చుని కాఫీ తాగుతూ.

"అయితే పదిహేడో తారీఖున యిక్కడకు వస్తాడన్నమాట." అన్నాడు.

"యీరోజు పదోతారీఖు. అంటే యింకా వారంరోజులుందన్నమాట" అంది దుర్గమ్మ. ఆమాట కనీసం పదిహేనుసార్లయినా అనుకుని ఉంటుందామె.

'ఆ వారం రోజులూ ఎంత తొందరగా గడుస్తాయా?' అనిపించిందామెకి.

ఆ తర్వాత విశ్వనాథం ఆఫీసుకెళ్లిపోయేడు ...

మరో మూడు రోజుల తర్వాత —

విశ్వనాథం ఆఫీసునించి యింటికి వస్తూనే—

"అబ్బ ఎందుకో కడుపులో నొప్పెడుతోంది దుర్గా" అన్నాడు కడుపు నొక్కుకుంటూ.

దుర్గమ్మకి కంగారుపుట్టింది. "ఎందుకు నొప్పెడుతోంది? జ్వరంగానీ వచ్చిందా?" అంది ఆవిడ చెయ్యిపట్టుకుని పరీక్ష చేస్తూ.

అంత బాధలోనూ దుర్గమ్మ కంగారుకి, విశ్వనాథానికి నవ్వు వచ్చింది. "కడుపునొప్పికీ, జ్వరానికీ సంబంధమేమిటి దుర్గా?" అన్నాడు నవ్వుతూ.

"పోనీలెండి, మాత్ర తెప్పించమంటారా పద్మచేత?" అంది.



"ఆఫీసు నుంచి వస్తూ దార్లో కొనుక్కున్నాన్లే."

"వేడి కాఫీతో వేసేసుకోండి అదే సర్దుకుంటుంది. ఎందుకొచ్చిందో, ఏమిటో ?" అంది వంటింట్లోకివెళ్తూ.

కాఫీ తయారు చేసి తీసుకువచ్చింది. విశ్వనాథం మంచంమీద పడుక్కున్నాడు. "ఏమండీ ! డాక్టర్ దగ్గరకెళ్తే బాగుంటుందేమో ?" అంది కాఫీ యిస్తూ.

"ఎందుకు దుర్గా అనవసరంగా ?" అని కాఫీతో ఆ మాత్రవేసుకునిపడుక్కున్నాడతను.

కడుపునొప్పి తగ్గిపోవాలని ఆ భగవంతుడికి వెయ్యి నమస్కారాలు పెట్టుకుంది దుర్గమ్మ. అయితే ఆ కడుపునొప్పి అంతటితో తగ్గలేదు. పైగా తొమ్మిది గంటలప్పుడు మరీ విజృంభించింది. అతను మరి భరించలేకపోయాడు.

దుర్గమ్మ కంగారుగా ఏడవడం మొదలెట్టింది. పద్మ పక్కింటి రామ్మూర్తిని పిలిచింది. ఆయన సాయంతో విశ్వనాథాన్ని డాక్టర్ దగ్గరకు తీసుకెళ్లేరు. ఆయనేదో పరీక్షించి 'నే చెయ్యగలిగింది ఏమీలేదు. కెజీ హెచ్‌కి.తీసుకెళ్లండి" అన్నాడు.

దుర్గమ్మకి దుఃఖం కట్టలు తెంచుకుంది. రిక్షా తిన్నగా కింగ్‌జార్జ్ హాస్పిటల్ దగ్గర ఆగింది. రామ్మూర్తి పద్మ దగ్గరనుండి అనంత్ అడ్రస్ తీసుకుని, 'ఫాదర్ సీరియస్. స్టార్ట్ ఇమీడియట్లీ"అని టెలిగ్రావ్ యిచ్చి వచ్చాడు. పద్మకి అంతకన్నా ఏం చెయ్యాలో తోచలేదు.

హాస్పిటల్‌లో డాక్టర్ ఆపరేషన్ చేస్తేనే గాని లాభం లేదన్నాడు.

"ఎలాగోలా అతన్ని బతికించండి డాక్టర్

గారూ !"అన్నాడు రామ్మూర్తి.

వెంటనే ఆపరేషన్‌కు ఏర్పాట్లు జరిగిపోయేయి విశ్వనాథాన్ని స్ట్రెచర్ మీద ఆపరేషన్ థియేటర్‌లోకి తీసుకు వెళ్లేరు.

దుర్గమ్మకి 'ఆపరేషన్' అన్నమాట వినగానే చాలా భయం కలిగింది. ఆమె, పద్మ ఏడవడం మినహా మరేంచెయ్యలేక పోయేరు. రామ్మూర్తి వాళ్లిద్దరినీ ఓదారుస్తూనే ఉన్నాడు

దుర్గమ్మకి హఠాత్తుగా, తన తండ్రికి గుండెల్లో నొప్పి రావడమూ, డాక్టర్ దగ్గరకు తీసుకు వెళ్లేలోపుగానే చచ్చిపోయిన సంగతీ గుర్తుకు వచ్చాయి ఎందుకో.

"భగవంతుడా ! నన్నన్యాయం చెయ్యకు" అని దణ్ణం పెట్టుకుంది.

గంటకి పైగా గడిచిపోయింది. క్షణమొక యుగంలా గడిచింది ఆ గంటసేపూ. నిముష నిముషానికీ అక్కడున్న ఆరు కళ్లూ ఆపరేషన్ థియేటర్ తలుపులవేపు ఆశగా చూసేవి.

తర్వాత ఆపరేషన్ థియేటర్ తలుపులు తెరుచుకున్నాయి

"ఇరవై నాలుగు గంటలు గడిస్తేగానీ యే సంగతీ చెప్పలేం"అన్నాడు డాక్టర్.

విశ్వనాథాన్ని స్ట్రెచర్ మీద తీసుకువచ్చి బెడ్ మీద పడుకోబెట్టేరు. ముగ్గురూ ఆశగా అతని ముఖంవేపు చూడసాగేరు. దుర్గమ్మా, పద్మా మౌనంగా ఏడవసాగేరు. అనంత్ వచ్చే దాకా రామ్మూర్తి వాళ్లని ఓదారుస్తూనే వున్నాడు. అనంత్ అర్ధరాత్రి రెండుగంటలకు వచ్చేడు. అతను చాలా సేపట్నుంచీ ఏడుస్తున్నాడనడానికి అతని కళ్లలో యెరుపే సాక్ష్యం.

అతన్ని చూస్తూనే కౌగిలించుకుని మరోసారి ఏడిచింది దుర్గమ్మ.

అనంత్ కూడా పసి పిల్లడిలా ఏడవడం మొదలెట్టేడు.

"ఓయ్ అనంత్ ! మగవాడి వయ్యుండి నువ్వుకూడా ఏడిస్తే ఎలాగోయ్ ?" అన్నాడు రామ్మూర్తి.

"ఏదో దుఃఖం పట్టలేక ఏడిచేను. మా నాన్నగారి కెలా ఉంది?"అడిగేడు ఆతృతగా.

"ఆపరేషన్ చేసారు. ఇరవై నాలుగు గంటలు గడిస్తే గానీ ఏ సంగతీ చెప్పలేమన్నారు" అన్నాడాయన.

అనంత్ కొంచెంసేపు మాట్లాడలేదు. తర్వాత—

"మీరిక యింటికి వెళ్లండి రామ్మూర్తి గారూ ! మా కోసం మీరు చాలా శ్రమ తీసుకున్నారు" అన్నాడు

"శ్రమేముందోయ్ ఇందులో? మన పక్క వాళ్లు ఆపదలో ఉంటే ఆదుకోవడం మన ధర్మం కాదా? భలేవాడివే."

"ఫర్వాలేదు లెండి. మా నాన్నగారినినేను చూసుకుంటాను."

రామ్మూర్తి వెళ్లిపోయేడు అనంత్‌తండ్రి కాళ్ల దగ్గర కూర్చున్నాడు. రెండో వైపు దుర్గమ్మ ఏడుస్తూ కూర్చుంది. ఆమెకి విశ్వనాథం కళ్లు తెరిస్తేనే గాని దుఃఖం తగ్గేట్టులేదు తలదగ్గర పద్మ నిలబడిఉంది. ముగ్గురూవిశ్వనాథంముఖంలోకిచూస్తున్నారు.

టైమ్ నాలుగున్నర దాటింది మరోసారి డాక్టర్‌వచ్చి టెంపరేచర్ నోట్ చేసుకున్నాడు. సంతృప్తికరంగా ఉందని అతని ముఖమే చెప్తోంది

"ఫర్వాలేదు మిస్టర్ అనంత్ ! కాస్త 'హోప్' ఉంది " అన్నాడు.

అనంత్ గుండె తేలికైంది కానీ దుర్గమ్మకి మాత్రం కంగారు తగ్గలేదు.

"థాంక్యూ డాక్టర్ !" అన్నాడు కృతజ్ఞతగా. డాక్టర్ వెళ్లిపోయేడు

"అమ్మా ! కాస్త కాఫీ తాగుతావా ?" అన్నాడు అనంత్.

"వద్దురా బాబూ! ఆయన కళ్లు తెరిస్తేగానీ నాకేదీ సయించదు." అందామె.

"నాకోసమేనా తాగమ్మా. రాత్రి నేను భోజనంకూడా చేయలేదు. అయినా, మరేం ఫర్వాలేదని డాక్టర్ చెప్పాడుగా." అన్నాడు.

దుర్గమ్మ అయిష్టంగానే ఒప్పుకుంది.

అనంత్ బయటకు వెళ్లేడు. పద్మముఖం కడుక్కోవడానికి వెళ్లింది.

దుర్గమ్మ విశ్వనాథం ముఖంలోకి బాధగా చూసింది.

"తామిద్దరూ కలిసి యిరవయ్యేళ్లకు పైగా కాపురంచేసేరు. ఇప్పుడాయన విడిపోతే తనబాధ భరించగలదా ?... భగవాన్ ! నా మాంగల్యం కాపాడు." అని దేముడికి దణ్ణం పెట్టుకుంది. మంగళసూత్రం కళ్లకద్దుకుంది.

పద్మ లోపలకి వచ్చింది. కట్టుకున్న చీర కొంగుతో ముఖం తుడుచుకుంటోంది.

అనంత్ లోపలకి వచ్చేడు, కాఫీ గ్లాసులతో. దుర్గమ్మకీ, పద్మకీ రెండు గ్లాసులు అందించేడు.

డా॥ పి.వి.కె. రావ్, B.A., సెక్స్ స్పెషలిస్ట్

వైద్యవిద్వాన్ — వైద్యాచార్య హస్తప్రయోగం, నరముల బలహీనత, అంగము చిన్నదగుట, శీఘ్రస్ఖలనము, శుక్రనష్టము, సుఖరోగములకు, మానసిక వ్యాధులకు శాస్త్రీయ చికిత్స, విదేశీ యంత్రములతో ప్రత్యేక చికిత్స, పోస్టుద్వారా కూడా చికిత్స గలదు.

రా ఘ స్ క్లి ని క్

టి. బి. రోడ్, తెనాలి. ఫోన్. 700

SUVARNA

దేవి పిల్స్
REGD

వాడండి ముఖ్యంగా అలస్యమైన, క్రమముగాకాక పోయిన, బాధతోకూడిన లేక ఆగిపోయినబహిష్టకు

సృష్టితలోని ఆరోగ్యమునకు ఎట్టిహాని కలిగించవు

SEALED PACKING: 28 & 14 TABLETS
AVAILABLE AT ALL CHEMISTS

MFRS: SEENU & CO., MADRAS-21

మీకు సంతానం లేదా ?

ఆపరేషన్, యితర వైద్య చికిత్సలచే నిరాశ చెందిన సోదరీమణు లనేకులు మా సలహాలచే సంతాన వంతులయి ఇచ్చిన యోగ్య పత్రములు గలవు

వివరములకు

శ్రీ నాగార్జున మూలిక కుటీరం

రైల్వేస్టేషన్ వద్ద, రామాలయం వీధి,

తెనాలి – 2.

పట్టు చీర

ఎండాకాలం కావడంవల్ల అయిదు గంటలకే తెల్లగా తెల్లవారిపోయింది.

* * *

"హమ్మయ్య! గండం గడిచిపోయినట్లే." అనుకుంది మరోసారి, దుర్గమ్మ.

అప్పటికిగానీ ఆమె గుండె తేలికపడలేదు.

ఆ చూపులనీ, ఆ చూపులలో ఆతృతనీ అర్థంచేసుకున్న .విశ్వనాథం తృప్తిగా ఆమె కళ్లలోకి చూశాడు.

అప్పటికి విశ్వనాధాన్ని హాస్పిటల్ నుండి యింటికి తీసుకొచ్చి రెండు రోజులైంది.

"అమ్మా! ఈ రోజేం వండమంటావ్?" అడిగింది పద్మ వంటింట్లోంచే. ఈ రెండు రోజులూ దుర్గమ్మ,విశ్వనాథం మంచందగ్గరే కూర్చుంది.

"మీరీరోజు చారూ అన్నం తినొచ్చని డాక్టర్ అన్నాడుగా" అంది, భర్త వేపు ఆప్యాయంగా చూస్తూ.

అవునన్నట్టుగా తలఊపేడు విశ్వనాథం.

"కమ్మగా చారు పెడతానుండండి." అని లేచింది దుర్గమ్మ.

భర్త తనవంట యిరవైరెండేళ్ల నుండి తింటున్నా, ఆ రోజు మళ్లీ భర్తకి వండి పెట్టాలనిపించింది దుర్గమ్మకి.

వెంటనే స్నానంచేసి, దేముడికి పూజ చేసుకుంది. ఆ తర్వాత పొయ్యిమీద ఎసరుపడేసింది.

"ఏమే పద్మా! అనంత్ యింకా లేవలేదు కదూ ?" దుర్గమ్మ అడిగింది.

"లేదు లేపమంటావా ?"

'వద్దులే, పడుకోనీ. వాడు రాత్రంతా డికి రెండు రోజులై నిద్దర్లేదు" అంది

మరో పావుగంటకే అనంత్ లేచాడు. ముఖం కడుక్కొని, వంటింట్లోకివచ్చి పీట వేసుకుని కూర్చున్నాడు. దుర్గమ్మ అనంత్‌కి ఫ్లాస్కులో కాఫీ యిచ్చింది.

పద్మకూడా వంటింటి తలుపుకి చేరబడి నిలబడింది.

"ఆరోజు రాత్రి నీకెన్ని గంటలకి టెలిగ్రామ్ అందింది ?" అనడిగింది.

"రాత్రి పదకొండున్నరకి అందింది. వెంటనే బట్టలు వేసుకుని స్టాండుకు బయల్దేరేను ఆ టెలిగ్రామ్‌ని చూడగానే నాకు కాళ్లూ, చేతులూ ఆడలేదు. అసలేం చెయ్యాలో తోచలేదు తీరా స్టాండుకి వెళ్లేసరికి ఒక్క బస్సు కూడా లేదు. ఎలారా భగవంతుడా అనుకున్నాను. నిజంగా ఆ దేముడెప్పుడూ మనని ఓ కంట కనిపెడుతూనే ఉంటాడనుకో అమ్మా! అక్కడెవడో టాక్సీ వాడు "ఏ ఊరెళ్లాలిసార్ ?" అనడిగేడు. "వైజాగ్" అని చెప్పేను. "మా టాక్సీ వెళ్తోంది. వస్తారా?" అన్నాడు దేముడు దయ చూపించినందుకు దణ్ణం పెట్టుకుని బయల్దేరాను. డ్రైవర్‌కి చెప్పాను, యిలా మా నాన్నగారికి సీరియస్‌గా ఉందని, కాబట్టి నువ్వు వేగంతో తీసుకెళ్లాలని. "మీ కెందుకు సార్ మూడున్నర గంటల్లో వైజాగ్‌లో దించే పూచీనాది" అన్నాడు వాడు. నిజంగా అన్నమాట నిలబెట్టుకున్నాడు. వైజాగ్ వచ్చేసరికి నిండా మూడున్నర గంటలు పట్టలేదు. వెంటనే రిక్షాలో మన యింటికి వెళ్లాను. అక్కడెవరూ లేరు. తాళంవేసిఉంది. రామ్మూర్తిగారింటికివెళ్లి అడిగేను. వాళ్ళు చెప్పేరు, నాన్నగారిని కేజిహెచ్‌లో జాయిన్ చేసేరని! నా కెంతో ఏడుపొచ్చిందమ్మా! మళ్లీ అదే రిక్షాలో హాస్పిటల్‌కి వచ్చేసేను." అన్నాడు ముగిస్తూ.

అనంత్ చెప్తున్నంతసేపూ కూర తరుగుతూ వింటోంది దుర్గమ్మ.

"ఆ హడావుడిలో బట్టలే తీసుకురావడం మరిచిపోయాను పద్మా! ఆ ఫేంటూషరూ కాస్త సర్ఫ్‌లో పెట్టు" అన్నాడు అనంత్

"అలాగేరా."

"నేనింకా పదిహేడో తారీఖు ఉదయం వచ్చి, ఆ రోజు రాత్రికి బయల్దేరదామనుకున్నాను యింతలో యిలా జరిగింది లేకపోతే పద్మచీరా, నీ చీరా, నాన్నగారి పంచె తెచ్చేవాణ్ణే !" అన్నాడు.

"నీ కోసమేమేనా కుట్టించుకున్నావా ?" దుర్గమ్మ అడిగింది.

"లేదమ్మా ! వచ్చేనెల కొనుక్కుంటాన్లే. నీకొన్న పట్టుచీర చాలా బాగుందమ్మా! నీలంరంగు మీద పెద్ద పెద్ద పువ్వులు నీకు నీలంరంగంటే చాలా యిష్టమనే ఆ పట్టుచీర తీసుకున్నాను. నువ్వు ఆ చీర కట్టుకుంటే నిండుగా బాగుంటుంది" అన్నాడు అనంత్.

"నా కెందుకులేరా? ఆ చీర పద్మ కట్టుకుంటుందిలే" అంది దుర్గమ్మ తృప్తిగా.

అనంత్ తల్లి ముఖంలోకి ఆశ్చర్యంగా చూస్తూ ఉండిపోయేడు.

అతని కళ్లముందు తల్లికోసం కొన్న పట్టుచీర మెదిలింది.